దారులన్నీ జిల్లా కేంద్రానికే..

- దీక్షా దివస్‌కు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు
- కేసీఆర్ దీక్షను జ్ఞాపకం చేసుకున్న ప్రజలు
- బీఆర్ఎస్ అధినేతతోనే స్వరాష్ట్ర కల సాకారమైందని వెల్లడి
- నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో నూతనోత్సాహం

కామారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న దీక్షాదివస్ ఇన్‌చార్జి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ విప్ గోవర్ధన్ తదితరులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 29: జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ అభిమానులు జిల్లాకేంద్రం కామారెడ్డికి తరలివెళ్లారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ విజయవంతమైంది. పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ అధ్యక్షతన, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ దీక్షా దివస్ ఇన్‌చార్జిగా నిర్వహించిన కార్యక్రమంతో కామారెడ్డి పట్టణం గులాబీమయంగా మారింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోనే స్వరాష్ట్ర కల సాకారం అయ్యిందని ప్రజలు గుర్తు చేసుకున్నారు. 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో..' అనే నినాదంతో అధినేత చేపట్టిన ఆమరణ దీక్షతో కేంద్రం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షా దివస్‌కు బాన్సువాడలోని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి, పోలీస్ కిష్టయ్య, కొయ్యగుట్ట చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 20 వాహనాల్లో కామారెడ్డికి బయల్దేరి వెళ్లారు. గాంధారి మండలం నుంచి తరలిన వారిలో ముదెల్లి విండో చైర్మన్ సజ్జనపల్లి సాయిరాం, గాంధారి మాజీ ఎంపీపీ రాధాబలరాం నాయక్, నాయకులు రమేశ్, దుర్గం శివాజీ, దొల్లు సాయిలు, అంజయ్య, కృష్ణ, పండిత్ తదితరులు ఉన్నారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు లింగంపేట, తాడ్వాయి మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు దివిటి రమేశ్, రవీందర్‌రావు, మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు ముదాం సాయిలు, ముదాం నర్సింహులు, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తరలివెళ్లారు. ఉమ్మడి నిజాంసాగర్ మండలం నుంచి మాజీ ఎంపీపీ పట్లోళ్ల జ్యోతీ దుర్గారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సాదుల సత్యనారాయణ, సీడీసీ మాజీ చైర్మన్ గంగారెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రమేశ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, విండో చైర్మన్లు వాజిద్ అలీ, నరసింహారెడ్డి, కళ్యాణీ విఠల్ రెడ్డి తదితరులు తరలివెళ్లారు. మద్నూర్ మండల పార్టీ అధ్యక్షుడు బన్సీపటేల్ ఆధ్వర్యంలో నాయకులు దరాస్ సురేశ్, గఫర్, గోవింద్, హన్మాండ్లు, నాగేశ్, రవి, రాజు, సాయి తదితరులు కామారెడ్డికి తరలివెళ్లారు. పిట్లం మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు విజయ్, ప్రతాప్‌రెడ్డి, నస్సాగౌడ్, సత్యం తదితరులు దీక్షా దివస్‌కు తరలిన వారిలో ఉన్నారు. బిచ్కుంద నుంచి పార్టీ మండలాధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయ్, నాయకులు నాల్చారు శ్రీనివాస్, నాల్చారు బాలాజీ, డాక్టర్ రాజు, సంజూ పటేల్ తదితరులు తరలివెళ్లారు. బాన్సువాడ మండలం బోర్లం గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకుడు మమ్మయి లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు మన్నె అనిల్, నల్లోల్ల సాయిలు, రాజ్‌కుమార్, రాజశేఖర్, విష్ణువర్ధన్, దిలీప్, సిద్దూ, రమేశ్ తదితరులు ఉన్నారు. నస్రుల్లాబాద్ మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు గౌడ్, శేఖర్, ఫయాజ్, సాయిలు, సాయికుమార్ తదితరులు వెళ్లారు.

బాన్సువాడ నుంచి నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్

లింగంపేట మండల బీఆర్ఎస్ నాయకులు

గాంధారి మండల బీఆర్ఎస్ నాయకులు

పిట్లం నుంచి..

మద్నూర్ నుంచి..

నస్రుల్లాబాద్ నుంచి..

ఉమ్మడి నిజాంసాగర్ మండల నాయకులు, కార్యకర్తలు

బిచ్కుంద నుంచి..

కేసీఆర్ దయతోనే బాన్సువాడ అభివృద్ధి

మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్

బాన్సువాడ, నవంబర్ 29 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దయతో బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి సాధించిందని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. తెలంగాణ రాకముందు బాన్సువాడ పరిస్థితి ఎలా ఉందో ప్రజలకు తెలుసన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచే ఎమ్మెల్యేగా గెలిపించారని, రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ గులాబీ జెండా ఎగురడం ఖాయమన్నారు. కేసీఆర్‌పై ఉన్న ప్రేమతో వందలాది మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులు, ప్రజలు బాహాటంగానే అంటున్నారని అన్నారు. కొంత మంది తమ రాజకీయ ఉనికి కోసం బాన్సువాడను అభివృద్ధి చేశారని చెప్పుకుంటున్నారని, అది నిజం కాదని, అన్ని విషయాలు ప్రజలకు తెలుసని అన్నారు. రాబోవు రోజుల్లో ఉండేది కేసీఆర్ సర్కారేనని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోచి గణేశ్, చాకలి సాయిలు, గౌస్, రమేశ్ యాదవ్, మోస్రా ప్రశాంత్ రెడ్డి, చందూర్ మాధవరెడ్డి, ప్రవీణ్‌యాదవ్, ఉస్మాన్, కోటగిరి మాజీ ఎంపీటీసీ ఫారుఖ్, రుద్రూర్ మధు, పొతంగల్ నవీన్ గౌడ్, బీర్కూర్ మాజీ సర్పంచ్ విఠల్, నస్రుల్లాబాద్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

బిచ్కుందలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

బిచ్కుంద, నవంబర్ 29: నిజామాబాద్‌లో ఇటీవల న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా బిచ్కుంద మున్సిఫ్ కోర్టు న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బిచ్కుంద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాశ్ పటేల్ మాట్లాడుతూ.. న్యాయవాదిపై దాడిచేసిన దుండగుడిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు మహమూద్, లక్ష్మణ్ రావు, మల్లేశ్, విఠల్, శ్రీనివాస్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేటలో కళాజాత ప్రదర్శన

లింగంపేట, నవంబర్ 29: కలెక్టర్ ఆదేశాల మేరకు లింగంపేటలో శుక్రవారం కళాజాత ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాజాత బృందం సభ్యులు ఆకుల మహేందర్, విఠల్‌రెడ్డి, నాగరాజు, ప్రశాంత్‌రెడ్డి, పోశెట్టి, కాశీరాం, సవిత, లత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బాన్సువాడలో మహిళా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ, నవంబర్ 29 : బాన్సువాడలోని పాత మున్సిపాలిటీ కార్యాలయంలో ఇందిరాక్రాంతి పథం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటిన్‌ను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం దవాఖానలోని షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయనవెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, డీఆర్డీవో సురేందర్, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, ఏపీఎం పద్మ, సంతోష్ రెడ్డి, మండల సమాఖ్యలు, సభ్యులు, వీఏవోలు, మహిళలు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీని అభివృద్ధిపథంలో నడిపించాలి

నస్రుల్లాబాద్, నవంబర్ 29: మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. రైతుల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నిర్వహించిన బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దుర్గం శ్యామల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నాయకుడు పోచారం సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రఘు, విఠల్, నాయకులు శ్రీనివాస్, సందీప్, శశికాంత్, మాజీద్, ఆరీఫ్, గాంధీ, అధికారులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఎల్లారెడ్డి యూనిట్ నూతన కమిటీ ఏర్పాటు

టీఎన్జీవోస్ ఎల్లారెడ్డి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 29: టీఎన్జీవోస్ ఎల్లారెడ్డి యూనిట్ నూతన కమిటీ ఎన్నికలు శుక్రవారం నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి తెలిపారు. ఎన్నికల అధికారిగా సాయిలు వ్యవహరించారు. అధ్యక్షుడిగా మహిపాల్, కార్యదర్శిగా శ్రవణ్, కోశాధికారిగా రవీందర్, ఉపాధ్యక్షులుగా రాజు గౌడ్, శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలిగా వసంతలక్ష్మి, జాయింట్ సెక్రటరీలుగా సంతోష్‌రెడ్డి, అభినవ్‌కుమార్, మహిళా సంయుక్త కార్యదర్శిగా స్వాతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృష్ణ, పబ్లిక్ సెక్రటరీగా శంకరయ్య, ఈసీ సభ్యులుగా ప్రశాంత్‌కుమార్, శారద, శరత్‌చంద్రప్రసాద్, రవీందర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి నాగరాజు, అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు చక్రధర్, జిల్లా కోశాధికారి దేవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పోచయ్య, శ్రావణ్, దోమకొండ తాలుకా యూనిట్ అధ్యక్షుడు సంతోష్, అర్బన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ కార్యవర్గాల ఎన్నిక

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

నిజాంసాగర్, నవంబర్ 29: ఉమ్మడి నిజాంసాగర్ మండలాల పీఆర్టీయూ కార్యవర్గాలను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజాంసాగర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జె.సంతోష్ కుమార్, జె. సురేందర్, మహ్మద్‌నగర్ మండలానికి కలకొండ నారాయణ, వెంకట్‌రాంరెడ్డి ఎన్నికయ్యారు. వారితో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కుశాల్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో రెండు మండలాల విద్యాధికారులు తిరుపతి రెడ్డి, అమర్ సింగ్, కాంప్లెక్స్ హెచ్ఎం రాంచందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమణ, భాస్కర్ గౌడ్, లక్కనరహరి, రాష్ట్ర కార్యదర్శి రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు జనార్దన్, బాన్సువాడ మండల రూరల్ అధ్యక్షుడు నర్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

గాంధారి కస్తూర్బా పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న బాలల పరిరక్షణ విభాగం సామాజిక కార్యకర్తలు

గాంధారి, నవంబర్ 29: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సామాజిక కార్యకర్తలు శుక్రవారం అవగాహన కల్పించారు. సామాజిక కార్యకర్తలు మాలోత్ మోహన్, వీణ మాట్లాడుతూ.. బాలికలు అత్యవసర సమయంలో 1098 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ గంగారాం, కస్తూర్బా ప్రిన్సిపాల్ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ..

రామారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

రామారెడ్డి, నవంబర్ 29: రామారెడ్డిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేశ్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, కేసులు నమోదు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిలింగేశ్వరాలయంలో మహారుద్ర హోమం

పూజ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

నాగిరెడ్డిపేట, నవంబర్ 29: మండలంలోని తాండూర్ త్రిలింగేశ్వరాయంలో శుక్రవారం మహారుద్ర హోమం నిర్వహించారు. 11 మంది వేద పండితుల మంత్రోచ్చారణలతో 101 జంటలు ఈ హోమంలో పాల్గొన్నాయి. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఈ హోమంలో పాల్గొని త్రిలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయంలో మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు రూ.పది లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఆలయాన్ని కెమికల్ వాష్ చేసేందుకు గంగారెడ్డి, విక్రాంత్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మురళీగౌడ్, ఎల్లారెడ్డి ఏఎంసీ, బల్దియా మాజీ చైర్మన్లు వెంకట్రామిరెడ్డి, సత్యం కలిసి రూ.ఏడు లక్షల విరాళాలు అందజేశారు. ధర్మారెడ్డి – ముగ్ధంపూర్ రెండు వరుసల రహదారి నుంచి ఆలయం వరకు రోడ్డు ఏర్పాటు కోసం వెంకంపల్లి మాజీ సర్పంచ్ సుభాకర్‌రెడ్డి తన సొంత వ్యవసాయ భూమి ఇవ్వడంతో ఎమ్మెల్యే ఆయనతోపాటు దాతలను సన్మానించారు. కామారెడ్డికి చెందిన లక్ష్మణ్‌గుప్తా అన్నదాతగా వ్యవహరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు, ఆర్డీవో ప్రభాకర్, భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సాయిలు కుటుంబీకులను పరామర్శిస్తున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

లింగంపేట(తాడ్వాయి), నవంబర్ 29: తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మాలెపు సాయిలు తండ్రి ఇటీవల మరణించాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. ఆయనవెంట పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్‌రావు, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎర్త్ క్లబ్ ఏర్పాటు

రామారెడ్డి, నవంబర్ 29: రామారెడ్డి జడ్పీ బాలుర పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎర్త్ క్లబ్‌ను ఏర్పాటుచేశారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్, రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎర్త్ క్లబ్ – యంగ్ ఎర్త్ లీడర్ కార్యక్రమంలో భాగంగా ఆరు నుంచి 9వ తరగతి విద్యార్థుల నుంచి ఇద్దరి చొప్పున కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెవెల్యూషన్ ప్రోగ్రాం ఆఫీసర్ నగేశ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిక్షణకు ఈ కమిటీలు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ నివారణకు, మొక్కల సంరక్షణకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్, మెంటర్ టీచర్ మోహన్‌రెడ్డి, పీజీఆర్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాతృవృక్షానికి పూజలు

చెట్టుకు పూజచేస్తున్న విద్యార్థులు

నాగిరెడ్డిపేట, నవంబర్ 29: మండల కేంద్రంలోని గోపాల్‌పేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాతృ వృక్షానికి విద్యార్థులు పూజ చేశారు. సీజీఆర్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ అనుదీప్, రవికుమార్ మాట్లాడుతూ చెట్లను పెంచేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాస, వన దేవతల వేషధారణలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఏఎస్సై ఉమేశ్ బహుమతులను అందజేశారు. విద్యార్థుల నుంచి ఎర్త్ ప్రొటెక్ట్ టీంను ఎన్నుకొని బ్యాడ్జీలు అందించారు. ఇన్‌చార్జి హెచ్ఎం అరవింద్, పీడీ సభాత్ కృష్ణ, ఉపాధ్యాయుడు రాము తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★ డిచ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-326605
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కులగణన డాటా ఎంట్రీ పరిశీలన

డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న డీఎల్పీవో నాగరాజు

మద్నూర్, నవంబర్ 29: కులగణన సర్వే డాటా ఎంట్రీ మండలంలోని పెద్ద ఎక్లారా గ్రామంలో కొనసాగుతున్నది. డాటా ఎంట్రీని డీఎల్పీవో నాగరాజు స్థానిక ఎంపీడీవో రాణితో కలిసి శుక్రవారం పరిశీలించారు. వివరాలను తప్పులు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

రామారెడ్డి, నవంబర్ 29: సదాశివనగర్ మండలంలోని తుక్కోజివాడి అంగన్‌వాడీ కేంద్రం, ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి చందర్‌నాయక్ శుక్రవారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఎంపీడీవో సంతోష్, ఎంపీవో సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బీడీ కంపెనీని ముట్టడించిన కార్మికులు

బీడీ కంపెనీలో బైఠాయించిన కార్మికులు

మాచారెడ్డి, నవంబర్ 29 : పాల్వంచ మండలంలోని ఫరీద్‌పేట గ్రామంలో ఉన్న దేశాయి బీడీ కంపెనీని బీడీ కార్మికులు శుక్రవారం ముట్టడించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీడీ అండ్ సిగార్స్ యూనియన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. దేశాయి బీడీ కంపెనీ బీడీ కార్మికుల నుంచి రెండు వేల బీడీలు అదనంగా దోచుకుంటున్నారని అన్నారు. ఈ నెల 6వ తేదీన కంపెనీల ప్రతినిధులు, టేకేదారులతో మాట్లాడితే ఈ నెల 28న సమస్యను పరిష్కరిస్తామని చెప్పి ముఖం చాటేశారని, ఉదయం నుంచి కంపెనీలో ఉండి నిరసన తెలుపడంతో యాజమాన్యం దిగి వచ్చి అదనంగా రెండు వేల బీడీలు తీసుకోవడం బంద్ చేస్తామని, అలాగే అగ్రిమెంట్ పేపర్ ప్రతి బ్రాంచ్‌లో టేకేదారుతో రాసి ఇస్తామని హామీ ఇవ్వడంతో బీడీ కార్మికులు శాంతించారు. జిల్లా కోశాధికారి సత్యం, శ్రీహరి, భాగ్యమ్మ, మంజులరాణి, మంజుల జ్యోతి, లక్ష్మి, కళావతి, శ్రీలత, మమత పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

బాన్సువాడ రూరల్, నవంబర్ 29 : బాన్సువాడ మండలంలోని ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ తీసుకోవడంతో యువత శారీరకంగా నష్ట పోతున్నారని యాంటీ డ్రగ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ అన్నారు. అనంతరం మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని ప్రతిజ్ఞ చేసి, ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్ డిపోలో వనభోజనాలు

బాన్సువాడ టౌన్, నవంబర్ 29 : ఆర్టీసీలో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ఆర్టీసీ కుటుంబ సభ్యులేనని డివిజనల్ ఆర్ఎంవో సరస్వతి అన్నారు. ఆర్టీసీ ఎండీ ఆదేశాల మేరకు బాన్సువాడ ఆర్టీసీ బస్ డిపోలో శుక్రవారం కార్తీక వన భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న ఆయా విభాగాల సిబ్బందికి భోజనాలను ఏర్పాటు చేయడమే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో డివిజనల్ ఆర్ఎంఎం శంకర్, డిపో మేనేజర్ సరితాదేవి, డిపో సీఐ జానూబాయి, ఎంఎఫ్ కిష్టయ్య, సిబ్బంది బస్వంత్, కృష్ణ, జగదీశ్వర్, రాజారామ్, లింగురాం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ సిబ్బంది నిరసన

నిరసన వ్యక్తంచేస్తున్న ఎస్ఎస్ఏ సిబ్బంది

లింగంపేట/ నిజాంసాగ ర్, నవంబర్ 29: లింగంపేట కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల లో, నిజాంసాగర్‌లో సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ ఏ) సిబ్బంది శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. తమను రెగ్యులర్ చేయాల ని, లేని పక్షంలో డిసెంబర్ మొదటి వారంలో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ జిల్లా మహిళా అధ్యక్షురాలు వాసంతి, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సిబ్బంది సంతోష్‌రెడ్డి, రాజు, విజయ్, హేమలత, రేష్మ, బన్సీలాల్, సంగాగౌడ్, కృష్ణవేణి, మీన, లలిత, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. నిజాంసాగర్‌లో ఎస్ఎస్ఏ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలను ధరించి భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో శ్రీధర్‌కుమార్, రాజు, పంచాక్షరి, నర్సింహులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.